మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# కల్వకుర్తిలో నిర్వహించే బీజేపీ విజయసంకల్ప సభను విజయవంతం చేయాలి...

**- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా కేంద్ర పాడి పరిశ్రమల మత్స్యశాఖ మంత్రివర్యులు పురుషోత్తంరూప్ల, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణతో పాటు ఇతర బీజేపీ నాయకులు పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ రాష్ట్ర నాయకులు వీరేల్లి చంద్రశేఖర్, జిల్లా బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌లతో కలిసి ఆదివారం సభ స్తలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ తెలగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు సిద్దంగా కావాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీజేపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్‌ఔెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి,కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్‌రెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సురేందర్‌గౌడ్, చందు, శ్రీధర్, నరేష్ తదితరులు ఉన్నారు.



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## కొనసాగుతున్న ప్రజా చైతన్యయాత్ర...

**- ప్రజా చైతన్యయాత్రకు అపూర్వ స్పందన...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**తెల్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నేత, డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర కొనసాగుతోంది. ఆదివారం జమిస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా చైతన్యయాత్రకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామంలో పర్యటించి ప్రతి గడప గడపకు పర్యటించి ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఏమి లేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ హ యంలోనే చేసిన అభివృద్ధి ఉందని, గ్రామంలో ఏ ఒక్కరికి బీసీబంధు, దళితబంధు, మైనార్టీ బందు అందలేదన్నారు. ప్రభుత్వ పథకాలు ఎమ్మెల్యే బినామీలకు, వారి కార్యకర్తలకే వస్తున్నాయని, ప్రజలకు అందడం లేదని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని,ఈసారి సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోకుండా కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు.రాబోవుకాలంలో రాష్టంలో మరియు నాగర్‌కర్నూల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో తెల్కపల్లి మండల జెడ్పీటీసీ సుమిత్ర, నాగర్‌కర్నూల్ వైస్ ఎంపీపీ నిర్మల, తెల్కపల్లి మండల వైస్ ఎంపీపీ పర్వతాలు, జమిస్తాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేనిఫెస్టోపై బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు...

**-మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భీ ఫారం అందుకున్న సందర్భంగా నాయకుల హర్షాతిరేకాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా రాబోవు ఎన్నికల దృష్ట్యా సీఎం కేసీఆర్ అద్భుతమైన మేనిఫెస్టోను ప్రవేశ పెట్టారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అత్యంత గొప్ప మేనిఫెస్టోగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టో విడుదలతో పాటు మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ భీ ఫాం అందుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో న్యూ టౌన్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించుకున్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకొని నాయకులు, కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించడమే కాకుండా మహబూబ్‌నగర్‌లో మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని కనివీని ఎరుగని విధంగా అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విజయం నల్లేరు మీద నడకేనని మున్సిపల్ చైర్మన్ కేపీ నర్సింహ్మా లు పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆశీర్వా దంతో ముచ్చటగా మూడోసారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చారిత్రాత్మకమైన విజయం సాధిస్తారని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు గోపాల్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి.నర్సింహ్మలు, మూడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు గోపాల్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టన అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్ కిశోర్, జాజిమొగ్గ నరసింహ్మలు, బీఆర్ఎస్వీ రాష్ట ఉపాధ్యక్షులు సుదీప్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, పరమేష్ తదితరులు ఉన్నారు.





## దేవీ ఉత్సవాల్లో పోతురాజు సోమనాద్రి దంపతులు

**ఇటిక్యాల,అక్టోబర్ 15 ప్రభాతవార్త:**మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విగ్రహాదాత అయిన కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి కుటుంబ సభ్యులు ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు సోమనాద్రి తెలిపారు. అదే విధంగా గ్రామానికి చెందిన లంబోదర యూత్ సభ్యుల విన్నపం మేరకు దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని సోమనాద్రి సొంతంగా రూ.21వేలు వెచ్చించి ఇప్పించడంతో యూత్ సభ్యులు సోమనాద్రి కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాముడు, నరసింహ్ములు, ట్రస్ట్ సభ్యులు లంబోదర, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 14లో 8 ఖరారు..!

**-కాంగ్రెస్ తొలి జాబితా విడుదల...**
**-మొదటి జాబితాలో ఖరారు కానీ జడ్చర్ల, మహబూబ్‌నగర్, నారాయణపేట, ఇతర నియోజకవర్గాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ అసెంబ్లీ స్థానాలకు సంబంధించి తొలి జాబితాలో 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మొతం 55లో ఉమ్మడి జిల్లాకు సంబంధించి 14 నియోజకవర్గ స్థానాల్లో 8 అసెంబ్లీ టికెట్లను ఖరారు చేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి, ఇటీవల పార్టీలో చేరిన జూపల్లి కృష్ణారావు, సరిత తిరుపతయ్య, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణడ్డిలకు కొల్లాపూర్, గద్వాల్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి నియోజకవర్గాల నుంచి టికెట్లు ఖరారు చేశారు. కల్వకుర్తిలోను వంశీచంద్‌రెడ్డికి అసెంబ్లీ టికెట్ కేటాయిస్తారని దాదాపు ఖరారు అయిన తదుపరి ఇటీవల పార్టీలో చేరిన కసిరెడ్డి నారాయణరెడ్డికి కేటాయించారు. వంశీచంద్‌రెడ్డిని పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో నిలుపనున్నట్లు సమాచారం. కొల్లాపూర్‌లో చింతలపల్లి జగదీశ్వర్‌కు టికెట్ వస్తుందని ఆ వర్గం వారు ఆశించిన జూపల్లికి కేటాయించడం గమనార్హం.

తొలి జాబితాలో ఉమ్మడి పాలమూరు నుంచి
కల్వకుర్తి : కసిరెడ్డి నారాయణరెడ్డి
కొల్లాపూర్: జూపల్లి కృష్ణారావు
అచ్చంపేట : చిక్కుడు వంశీకృష్ణ
నాగర్‌కర్నూల్ : కూచకుళ్ల రాజేష్‌రెడ్డి
గద్వాల : సరిత తిరుపతయ్య
కొడంగల్ : రేవంత్‌రెడ్డి
షాద్‌నగర్ : వీర్లపల్లి శంకరయ్య

**రెండో జాబితా ఎప్పుడు...**

ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం 55 మంది అసెంబ్లీ జాబితాను ఖరారు చేయగా మిగతా స్థానాలకు సంబంధించి రెండో జాబితాను ఎప్పుడు ప్రకటిస్తారో తెలియపర్చలేదు. తొలి జాబితాలో ఎక్కడ ఇబ్బందులు లేని నియోజకవర్గాలకు సంబంధించి జాబితాను ఖరారు చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇద్దరికి మించి అభ్యర్థులు టికెట్ ఆశించడం పార్టీకి తలనొప్పిగా మారడంతో అభ్యర్థుల ఖరారు ఆలస్యమైనట్లు తెలుస్తోంది.

**అభ్యర్థులు ఖరారు కానీ నియోజకవర్గాలు...**

జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, వనపర్తి నియోజకవర్గాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో పేర్లు ఖరారు చేయకపోవడం గమనార్హం. అయితే ఈ నియోజకవర్గాల్లో రెండు వర్గాలు ఉండటం, టికెట్లు ఒకరికి మించి ఒకరు ఆశించడం పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జడ్చర్ల నుంచి అనిరుధ్‌రెడ్డి, నారాయణపేట నుంచి ఎర్ర శేఖర్, దేవరకద్ర నుంచి జి.మధుసూదన్‌రెడ్డి, మక్తల్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన సీతదయాకర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ కేటాయించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తల్ వైరల్ అవుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ఆదివారం విడుదల చేసింది. జాబితాలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను మొదటి జాబితాలోనే విడుదల చేయడంతో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనూత్సాహం నెలకొంది.






**నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి...**

ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం టికెట్ ఖరారు చేసింది. కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నియోజకవర్గంలో రెండు దఫాలుగా ఎమ్మెల్సీగా పనిచేశారు. నియోజకవర్గంలో అందరికి సుపరిచితుడు. అతని కుమారుడు డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ నుంచి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పేరును ఖరారు చేసింది.





**కల్వకురి నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి...**

బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు పనిచేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆప్తుడు. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న ఎమ్మెల్సీకి అధిష్టానం టికెట్ ఖరారు చేసి ఆదివారం విడుదల చేసిన జాబితాలో పేరును ఖరారు చేసింది. కల్వకుర్తి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించుకున్నారు.



**కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

కొల్లాపూర్ నుంచి నాలుగుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది, రెండు దఫాలు మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఖరారు చేసింది. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన జూపల్లికి కొల్లాపూర్ నియోజకవర్గంలో మంచి పట్టు ఉండటంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేసింది.



**అచ్చంపేట నియోజకవర్గం నుంచి చిక్కుడు వంశీకృష్ణ.**

నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా పనిచేస్తున్న చిక్కుడు వంశీకృష్ణకు అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఖరారు చేసింది. చిక్కుడు వంశీకృష్ణ గతంలో అచ్చంపేట ఎమ్మెల్యేగా పనిచేశారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.

తొలి విడతలోనే నాగర్‌కర్నూల్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారుచేయడంతో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో కనిపిస్తున్నారు.

# తెలంగాణ అందించిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం...

**6 గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారంలో వంశీ, ఎమ్మెల్సీలు -పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

వెల్దండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:సమైక్య పాలనలో ప్రజలు పడుతున్న బాధలు చూసి నేనున్నానని భరోసాను కల్పించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాకు బహుమతిగా ఇద్దామని సీడబ్ల్యూసీ నేత, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడి , ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల హామీలపై సీడబ్ల్యూసీ నేత, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడి , ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన మాటలను నమ్మవద్దని, తాము ప్రకటించిన 6 గ్యారెంటీలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారన్నారు. మన ప్రాంతానికి కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు రావడానికి ఎంతో కృషి చేశానని, భూ నష్ట పరిహారం కోసం హైకమాండ్‌తో కొట్లాడి నష్ట పరిహారం అందించానని ఎమ్మెల్సీ తెలిపారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి అభివృద్ధిని విస్మరించారని, కేఎల్ఐ కాల్వల్లో మట్టికూడా తీయలేకపోయారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారో, నేను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్సీ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, నారాయణరెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, రాష్ట కార్యదర్శి శేఖర్, నాయకులు జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, రవీందర్ యాదవ్, రాజుయాదవ్, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్, కృష్ణ, నారాయణ, రమేష్ గౌడ్, శంకర్‌నాయక్, పోలే రాజు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు



ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం



# ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలిచి వస్తాం..

**కేసీఆర్ చేతుల మీదుగా బీఫారం అందుకున్న మంత్రి సింగిరెడ్డి,ఎమ్మెల్యే చిట్టెం,లక్ష్మారెడ్డి,ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** వనపర్తి ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలిచి వస్తానని,ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా తెలంగాణభవన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి.కేసీఆర్ సహకారంతో మీదుగా మంత్రి.నిరంజన్ రెడ్డి బి ఫారం అందుకున్నారు.సీఎం కేసీఆర్ సహకారంతో వనపర్తికి గట్టి పునాదులు వేశారని,ప్రజలు మరోసారి ఆశీర్వది స్తే ఈ అభివృద్దిని మరింత ముందుకు తీసుకెళ్లానని చెప్పారు.ఇంజనీరింగ్,మెడికల్,నర్సింగ్, మత్స్య,వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేశానని,విశాలమైన రహదారులు,నూతన మార్కెట్,వేసైడ్ మార్కెట్,సమీకృత మార్కెట్,టౌన్ హాల్,మతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణం,రహదారుల విస్తరణ పట్టణానికి కొత్త శోభ తెచ్చాయన్నారు.లక్ష ఎకరాలకు పైగా సాగునీరు తీసుకువచ్చామని, వల సెల్లిన ప్రజలు వెనక్కివస్తున్నారని,సాగునీటి రాకతో పంలు పుష్కలంగా పండుతున్నాయని అన్నారు.ఐటీ టవర్ ను వనపర్తికి తలమానికంగా నిర్మిస్తామని,ఇచ్చిన,ఇవ్వని హామీలు నెరవేర్చానని గుర్తు చేశారు.ప్రణాళికాబద్దంగా వనపర్తి అభివృద్ధికి బాటలు వేశానని,కండ్లకు కనిపిస్తున్న అభివృద్దిని చూసి ఓటు వేసి అండగా నిలవాలన్నారు.



వనపర్తి శాసన సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ చేతుల మీదుగా బి ఫారం అందుకుంటున్న మంత్రి.నిరంజన్ రెడ్డి



ముఖ్యమంత్రి చేతుల మీదగా బి ఫామ్ అందుకుంటున్న చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా.**

**మక్తల్ నియోజకవర్గ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

**అమరచింత,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో గత పది సంవత్సరాలు మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నానని మళ్లీ మక్తల్ నియోజకవర్గం ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.ఆదివారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిట్టెం రామ్మోహన్ రెడ్డికి బి ఫామ్ అందుకున్నారు.మక్తల్ నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సాగునీరు.రైతుబంధు,రైతు భీమా,విద్యుత్ కొరత లేకుండా చేశానని ఆయన తెలిపారు.



కేసీఆర్ చేతుల మీదుగా భీపాం అందుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





సీఎం కేసీఆర్ చేతులు మీదుగా బీఫామ్ అందుకుంటున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**లక్ష మెజార్టీ సాధిస్తాం...**

**-బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ చేతుల మీదుగా భీఫాం అందుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 15 ప్రభాతవార్త:జడ్చర్ల నియోజకవర్గంలో గత 9 ఏళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ప్రతి పథకాన్ని అర్హుల గడప వరకు చేర్చామని, హ్యాట్రిక్ విజయం తప్పనిసరి సాధిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా భీఫాం అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తే అందరి సమన్వయంతో ముందుకు సాగి లక్ష మెజార్టీ సాధించే దిశగా అడుగులు వేద్దామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

**సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల ..!!**

**భూత్పూర్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు.రెండు మార్లు దేవరకద్ర ఎమ్మెల్యేగా గెలిచి ముచ్చటగా మూడో సారి విజయం సాధించి హాట్రిక్ కొట్టాలనే తపనతో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

### సామాజిక మాధ్యమాల్లో

## అనుచిత పోస్టులు చేయరాదు...

**- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్‌గౌతమ్ మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేసిన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రా, ట్విటర్, వాట్సాప్ గ్రూపుల్లో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గానికి కించపరిచే విధంగా పోస్టులు చేసిన వాటిని, ఇతరులకు ఫార్వర్డు చేసిన ఆ గ్రూప్ అడ్మిన్‌నీ బాధ్యుడిగా చేస్తూ ఫార్వర్డ్ చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇచ్చామని, ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైన పోస్టులు పెట్టిన, ఫార్వర్డు చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.



జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

## కాంగ్రెస్‌లో చేరిన భైరంపల్లి గ్రామస్తులు..

**-కండువా కప్పి ఆహ్వానించిన జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 15 ప్రభాతవార్త:**మిడ్జిల్ మండలం భైరంపల్లి గ్రామానికి చెందిన యువకులు,గ్రామస్తులు 30 మందికిపైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు భైరంపలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భైరంపల్లికి చెందిన రమేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు యాదయ్య, జంగయ్య, మల్లయ్య, సూరయ్య, బాలీశ్వర్, రమేష్‌యాదవ్, భూపాల్, బాలయ్య, శివ, నాని, సత్యం, కళ్యాణ్, గిరియాదవ్, ఖలీల్ తదితరలు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన భైరంపల్లి గ్రామస్తులతో అనిరుధ్‌రెడ్డి

### ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల

## విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం...

**మాగనూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**డ్రాగన్ శోటో ఖాన్ కరాటే డూ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. శ్రీ పతిభ విద్యానికేతన్ పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులతో కరాటే బెల్టు టెస్ట్ విభాగంలో 40మందికి ఎల్లో బెల్ట్, 30మందికి బ్లూ, 20 మంది ఆరెంజ్, 20 మంది మెరూన్ కలర్ బెల్టులు, నలుగురు విద్యార్థులు బ్లాక్ బెల్టులు సాధించారు. కరాటే విభాగంలో ఏఎస్ఐ మన్నన్, మాజీ సర్పంచ్ ఆనంద్‌గౌడ్, పుంజనూరు ఆంజనేయులు, వాకిటి వెంకటయ్యలు పాల్గొని కరాటే అనేది శారీరక ధృడత్వానికి మరియు మానసిక ధృడత్వానికి ఉపయోగపడుతుందన్నారు. ఏఎస్ఐ మన్నన్ చేతుల మీదుగా బెల్టులను విద్యార్థులకు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్ సాలం కరస్పాండెంట్ మధుసూదన్, ప్రిన్సిపాల్ మహేశ్వరి, ఉపాధ్యాయ బృందం సంధ్యా, భారతి, సంధ్య , ప్రియాంక, నర్సింహ్మలు, చిన్నప్ప, శేఖర్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేస్తున్న దృశ్యం

## నాగర్‌కర్నూల్‌లో హాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తాం..

**-నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి బీఫాం అందించడం పట్ల నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించుకు న్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను విడుదల చేశారని, మెనిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మరోసారి గులాబీ జెండా ఎగురవేసి హ్యాట్రిక్ విజయాన్ని రాష్ట్రంలో, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నమోదు చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు బాణ సంచా కాల్చిసంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.



సంబురాలు నిర్వహించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

## ల్యాప్రో స్కోపిక్ పద్ధతి ద్వారా కణితి తొలగింపు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం ఓ మహిళా గర్భసంచి నుంచి మూడు కిలోల కణితిని లాప్రోస్కోపి పద్ధతి ద్వారా తొలగించారు. తెల్కపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ (50) అనే మహిళా గర్భసంచి నుంచి 3 కిలోల కణతిని లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా తొలగించడం జరిగిందని సర్జన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు తెలిపారు. మహిళ రక్తహీనతతో ఐదు మిల్లీ గ్రాముల రక్తంతో బాధపడుతూ తమను ఆశ్రయించారని, ఆమెకు రక్తమెక్కించి తర్వాత లాప్రోస్కోపిక్ పద్ధతిలో ఈ ఆపరేషన్ నిర్వహించి కణతిని తొలగించామన్నారు. అనస్తీషియా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ నూర్జహాన్, డాక్టర్ స్వరూపరాణిలు శస్త్ర చికిత్సలో పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు...

**ఇటిక్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అల్లంపూర్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో మొట్ట మొదటిసారిగా గెలిచే వ్యక్తి అలంపూర్ ఎమ్మెల్యేగా సంపత్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అలంపూర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌యాదవ్, పద్మా వెంకటన్న,మద్దిలేటి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## కన్నుల పండువగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రోత్సవాలు..

**- గో మాతకు ప్రత్యేక పూజలు - శ్రీ బాలత్రిపుర సుందరి దేవీ అలంకరణలో వాసవీమాత**

**కల్వకుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**దేవీ శరన్నవరాత్రోత్సవాలను కల్వకుర్తిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వాసవీమాత అమ్మవారిని శ్రీ బాలత్రిపుర సుందరి దేవీ అలంకరణలో అలంకరించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ వాసవీమాత అనుగ్రహానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకకార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, సరస్వతిదేవీకి పరివారదేవతలకు అభిషేకములు, ప్రాత:కాల పూజలు, అఖండ దీపారాధన, దంపతులచేత ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులచే వేద పారాయణము, బాలభోగము, గోమాతకు మహిళలచే నిర్వహించిన ప్రత్యేకపూజలు ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారికి పల్లకి సేవ కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణాలు చేపట్టారు. శ్రీ గురు రాఘవేంద్ర నాదస్వర బృందం, వాసవీ దేవాలయం వారిచే వారు చేసిన నాదస్వర విన్యాసాలు ఎంతగానో అలరించాయి. ప్రదోష పూజలు, నైవేద్య సమర్పణ, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణల కార్యక్రమాలను భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి 108 కళశములచే ఊరేగింపు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శి బాదం రఘు, కోశాధికారి శ్రీనివాస్ కోటేశ్వర్, మిల్లర్లు సభ్యులు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీ క్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ బాలత్రిపుర సుందరి దేవీ అలంకరణలో అమ్మవారు



గోమాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



అమ్మవారికి 108 కళశములు తీసుకొస్తున్న దృశ్యం

## ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల పట్ల సర్వత్రా హర్షం..!!

**-భూత్పూర్ చౌరస్తాలో బాణా సంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**



భూత్పూర్‌లో బాణా సంచాలు పేల్చుతున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్



భట్టుపల్లి ఏవీఆర్ కాలనీలో బాణా సంచాలు కాల్చుతున్న సర్పంచి అంజి ఇతర ఎస్టీ నాయకులు



పోతులమడుగులో బాణా సంచాలు కాల్చుతున్న జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని ఇతర నాయకులు,గ్రామస్తులు

**భూత్పూర్, అక్టోటర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదివారం ప్రగతి భవన్‌లో ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భూత్పూర్ చౌరస్తాకు తరలివచ్చి బాణా సంచాలు పేల్చి, పరస్పరం స్వీట్లు పంచిపెట్టుకుని తమ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తమ అధినేత సీఎం కేసీఆర్ గ్యాస్ సిలెండర్‌ను రు.400లకే పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించడం, రైతులకు రైతు బంధు కింద ఎకరాకు రు.16వేలు ప్రకటించడం, అక్రిడిటేషన్ కల్గి ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే హెల్త్ స్కీంను వర్తింపజేయడం, ఆరోగ్యశ్రీ కింద రు.15 లక్షల వరకు వైద్య సేవలు వంటి సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ వైపు తీసుకెళ్తాయని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఫామ్ తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని పోతులమడుగు, భట్టుపల్లి ఏవీఆర్ కాలనీవాసులు సర్పంచి అంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. పోతులమడుగు గ్రామంలో జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి గ్రామ చావిడి వద్ద బాణా సంచాలు కాల్చారు. భూత్పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు మూస సాయిలు, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ అశోక్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, బోరింగ్ నర్సింహులు, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, అజ్జు, ఆకుల వెంకటయ్య, మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత హామీలే అమలు చేయలే,కొత్త మేని ఫెస్టో ఉత్తుత్తే..

**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు**



**అమరచింత, అక్టోబర్15, ప్రభాతవార్త:**కెసిఆర్ గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలనే 9 ఏళ్లు గడిచినా అమలు చేయలేదని, ఇప్పుడు మళ్లీ ఎన్నికల కోసం ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మరని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు అన్నారు. ఆదివారం అమరచింత మండల పార్టీ సమావేశం శ్యాంసుందర్ అధ్యక్షతన నిర్వహించా రు. ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదన్నారు. వడ్డీ కూడా మాఫీ చేస్తామని మాట తప్పారన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఆటకెక్కిందన్నారు. నిరుద్యోగ భృతి 3016 రూపాయల హామీకి అతిగతి లేదన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీలు నెరవేరలేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నిం చారు. గ్రూప్ వన్, గ్రూప్ టూ , గ్రూప్ త్రీ, డీఎస్సీ కానిస్టేబుల్ భర్తీ వాయిదాలు లీకేజీలతో ప్రహసనంగా మారిందన్నారు. ఇప్పటికే ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నానని తాజాగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రవల్లిక డీఎస్సి వాయిదాతో ఆత్మహత్య చేసుకుందన్నా రు. గిరిజన బంధు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, వాల్మీకులను ఎస్టీ జాబితాలో పెడతామన్న హామీలు నెరవేర్చలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 9 ఏళ్లయిన పూర్తి కాలేదని, 34 పంపులకు నార్లాపూర్ వద్ద ఒక పంపును మాత్రమే ప్రారంభించారన్నారు. ఇద్ది ప్రజలను మభ్య పెట్టడమేనని విమర్శించారు. ఈరోజు విడుదలచేసిన మేని ఫెస్టోలో రూ.400 లకే సిలిండర్, రైతు బంధు రూ.16000, వికలాంగుల పింఛన్ 6000 లు, ఆసరా పింఛన్ 3000, రూ.లు ఐదులక్షలు కేసీఆర్‌భీమా ఇవన్నీ ఉత్తుత్తిహామీలేనని గతాన్ని పోల్చితే అర్థమవుతుందన్నారు. దళితబంధు దగాబందుగా, గృహలక్ష్మి బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్మిగా మారిందని ఆరోపించారు. కెసిఆర్ మేని ఫెస్టో చూసి ఎవరూ మోసపోరన్నారు. సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సహాయ కార్యదర్శి భాస్కర్, రవీందర్, ఎండి కుతుబ్, రఘు, మల్లేష్, వెంకటేష్, అంజి, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేని ఫెస్టో పైన హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**వీపనగండ్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన బిఆర్ఎస్ ఎన్నికల మేని ఫెస్టో గురించి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయాలంటే సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిందని అన్నారు. తెలంగాణలో 93 లక్షల పైగా తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు కేసీఆర్ ఐదు లక్షల బీమా ఎల్ఐసి ద్వారా ప్రీమియం ప్రభుత్వమే చెల్లింస్తుందని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని, ఆసరా పెన్షను రూపాయలు 2016/ నుండి 5016/ రూపాయలకు పెంచడం, వికలాంగులకు పెన్షన్ 4016/ రూపాయల నుండి 6016/ రూపాయలకు పెంచడం, రైతు బంధు ఎకరాకు పదివేల నుండి 16000/ పెంచడం,. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్ రూపాయలు 400/ ఇస్తానని మేని ఫెస్టోలో పొందుపరచడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలలో కొల్లాపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి బీ ఫామ్ అందుకున్న హర్షవర్ధన్ రెడ్డిని అభినందిస్తూ ఎమ్మెల్యేగా హర్షవర్ధన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.



## భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహనీయుడు..

**ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు..**

**శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం**

**నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిను మహెూన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, చెలిమిల్ల శ్రీ వేణు గోపాల్ స్వామి ఆలయం దగ్గర శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి హాజరై అక్కడ ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిరస్మరణియుడని ఆయన గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం తన జీవితాన్ని త్యాగం చేసినమహనీయుడని, జీవితమంతా ఇస్రోకు అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత చేపట్టినా సామాన్య మానవుడిలా జీవితం గడిపిన మహెూన్నత పదవిని చేపట్టినా సామాన్య మానవుడిలా జీవితం గడిపిన మహెూన్నత వ్యక్తి కలాం అని ఆమన వివరించారు. అంతటి మహనీయుడు జయంతి సందర్భంగా శివ సాయి యూత్ సభ్యులు దాదాపుగా 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన కర్త రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తాం..

**-నవాబుపేటలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు**



**నవాబుపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:**వచ్చే ఐదేళ్లలో ప్రజల సంక్షేమము, అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఏం చేయబోతున్నందున పూర్తి ప్రణాళికతో బీఆర్ఎస్‌పార్టీ అధినేత, తెలంగాణ విధాత, అభివృద్ధి ప్రధాత సీఎంకేసీఆర్ చంద్రశేఖర్‌రావు మెనిఫెస్టో విడుదల చేయడం, సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బీఫాం అందించడం పట్ల నవాబుపేటలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. మరోసారి గులాభి జెండా ఎగురవేసి హ్యాట్రిక్ విజయాన్ని రాష్ట్రంలో, జడ్చర్ల నియోజకవర్గంలో నమోదు చేస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. నవాబుపేటలో బీఆర్ఎస్ శ్రేణులు బాణ సంచా కాల్చిసంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం...

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**



**నవాబుపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్చర్ల నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తిలో మరోసారి గులాభి జెండా ఎగురవేస్తాం...

**కల్వకుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు బీఫాం అందించడం పట్ల కల్వకుర్తిలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించుకున్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను విడుదల చేశారని, మెనిఫెస్టోలో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాలమూరు చౌరస్తాలో బాణ సంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మరోసారి గులాభి జెండాను ఎగురవేస్తామని, సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గులాభి శ్రేణులు ఉన్నారు.



